ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చొరవతో

## ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు మంజూరు



**ధర్మవరం, మార్చి 18 : పెన్ పవర్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను మున్సిపాలిటీ పరిధిలోని అత్యవసర మరియు ప్రధాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు. ఈ నిధుల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు, డ్రెయినేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే పనులను వేగవంతం చేయనున్నారు. పట్టణ ప్రజల బాగోగులు దృష్టిలో ఉంచుకొని, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించేందుకు మంత్రి గారు ప్రత్యేకంగా కృషి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ చేస్తున్న విశేష సేవలకు ధర్మవరం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి గారి అధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి గారు స్పష్టం చేశారు. ధర్మవరం మున్సిపాలిటీకి మంజూరైన ఈ నిధులతో పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా


## జిల్లాలోని అన్ని శాఖలు వారి లక్ష్యాలను అధిగమించాలి




జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, మార్చి 18: పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ : జిల్లాలోని అన్ని శాఖల అధికారులు లక్ష్యాలను అధిగమించి జిడిపి 15 పర్సెంట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అభివృద్ధి, ప్రగతి నివేదికల గురించి కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు వారి వారి శాఖలలో ఏ విధమైన చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందనే విధంగా నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, గనుల శాఖ, విద్యుత్ శాఖ ఫిషరీస్ డిపార్ట్మెంట్, అటవీశాఖ, పరిశ్రమల శాఖలతో సమీక్ష నిర్వహించారు, వ్యవసాయ శాఖలో గతంలో రైతులు ఏ పంటలు వేశారు వేశారు వాడికి ఎంత ఆదాయం వచ్చినది తెలుసుకొని ఆ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటను వేయవచ్చా అనే విషయాన్ని, జిల్లాలో ఎన్ని ఎకరాలకు నీటిని అందిస్తున్నాం, ఇంకా నీటి సోర్సెస్ కల్పించగలమా అనే విషయాలపై దృష్టి పెట్టి పంటల ద్వారా ఆదాయం పెరిగే విధంగా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు, ఇదే విధంగా అన్ని శాఖల వారు ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకొని ఇచ్చిన టార్గెట్లను అధిగమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో కూడా జిడిపి 15 పెరిగేలా చూడాలని, అధికారులు ఆదేశించారు, వీటికి సంబంధించిన ప్రగతి నివేదికలను రేపటి లోపల సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర రాజ్, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అటవీశాఖ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## షటిల్‌లో విజేతగా నిలిచిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి జట్టు

- దగ్గుపాటి ప్రసాద్ వర్సెస్ నాదెండ్ల మనోహర్ మధ్య షటిల్ పోటీలు
- మంచి షాట్స్‌తో ఆకట్టుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 18 : జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన షటిల్ పోటీల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జట్టు విజయం సాధించింది. టిడిపి ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, వెనిగళ్ళ రాము ఒక జట్టుగా, జనసేన ఎమ్మెల్యేలు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, బొమ్మిడి నాయకర్లు ఒక జట్టుగా షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి మంచి షాట్స్ తో ఆకట్టుకున్నారు. జనసేన జట్టుపై టిడిపి జట్టు విజయం సాధించింది. ఎంతో స్నేహపూర్వకంగా జరిగిన ఈ పోటీలు తమకు ప్రత్యేక అనుభూతిని నింపాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.





## హేతుబద్ధంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ



- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మార్చి 18 : పెన్ పవర్ ప్రతినిధి :** ప్రభుత్వం 117 జీవోను ఉపసంహరించి, రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణను చేపట్టిన నేపథ్యంలో పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ విద్యార్థుల తల్లిదండ్రుల అభీష్టం మేరకు హేతుబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాయదుర్గం నియోజకవర్గం మండల విద్యాశాఖ అధికారులతో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదంతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు.

ఎక్కడ కూడా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయరాదని, విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తిని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సశాస్త్రీయంగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పూర్తి అవగాహనతో, అప్రమత్తతతో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల దృష్ట్యా రోజు మార్చి రోజు ఒక్కొక్క నియోజకవర్గానికి సంబంధించిన మండలాల ఎంఈఓలతో సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని సంపూర్ణంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమావేశంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, పాఠశాల విద్యాశాఖ పిఎంయు సభ్యులు గురు మునికృష్ణ, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు, మదన్మోహన్, రాయదుర్గం నియోజకవర్గం ఎంఈఓలు పాల్గొన్నారు.

## రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, మార్చి 18: పెన్ పవర్ ప్రతినిధి :** రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, వాహనాలను ఓవర్ టేక్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రహదారి నియమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాహనదారులు హెల్మెట్ ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో తప్పనిసరిగా హెల్మెట్ వాడేలా "నో హెల్మెట్ -నో ఎంట్రీ" అనే బ్యానర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర బ్రిడ్జి వర్క్ పూర్తి చేశారని, బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కు సంబంధించి నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించుకుని త్వరితగతిన భూసేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు... అదే విధంగా వచ్చే సమావేశం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు...కిడ్స్ వరల్డ్ నుండి రాజ్ విహార్ సర్కిల్ వరకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వచ్చే సమావేశం నాటికి సమర్పించాలని కలెక్టర్ కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ను ఆదేశించారు.. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్‌కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి ఎన్హెచ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్ కు సంబంధించి, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. నగరంలో 156 సీసీ కెమెరా లకు గాను 135 కెమెరా లను ఇన్స్టాల్ చేశారని, మరో 21 సీసీ కెమెరాలకు సంబంధించిన లోకేషన్‌లలో కూడా ఏర్పాటు చేసే విధంగా తరువాయి 5లో..

## ఈ జ్ఞాపకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను : ఎమ్మెల్యే దగ్గుపాటి





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ మార్చి 18 :** తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తనకు మంగళవారం అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సన్నివేశం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు శాసనమండలి, శాసనసభ స్పీకర్లతో కలిసి ఎమ్మెల్యేలు ఫోటోలు జరిగింది. ఈ ఫోటో తన రాజకీయ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు, సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకుడిగా కోట్లాదిమంది అభిమానం చొరగన్న మంత్రి నారా లోకేష్ తో పాటు ఇంకా ఎంతో మంది సీనియర్లు, దిగ్గజాల మధ్య నేను ఎమ్మెల్యేగా ఉండటం గర్వంగా ఉందన్నారు. మరీ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి చరిత్రలో నిలిచిపోయే విధంగా 164 మంది ఎమ్మెల్యేలు గెలవడం అందులో నేను కూడా ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఈవియం గోడౌన్లను పర్యవేక్షించిన


## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, మార్చి 18: పెన్ పవర్ ప్రతినిధి :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పర్యవేక్షించారు. మంగళవారం టేక్కే మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, నంద్యాల తాసీల్దార్ ప్రియదర్శిని, ఎన్నికల విభాగపు తాసిల్దార్ జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున శివరామిరెడ్డి, బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిపైన సునీత విలియమ్స్ లాండింగ్





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 18 :** భూమిపైకి సునీత విలియమ్స్ ల్యాండింగ్ ప్రక్రియ ఎలా...!!! ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ నుంచి వ్యామోగాములు సునీత విలియమ్స్, బుక్స్ విల్ మోర్ తిరుగు ప్రయాణమైన సంగతి తెలిసిందే తెల్లవారుజామున వారిని తీసుకొస్తున్నట్లు వ్యోమ నౌక ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగింది. దీనిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది ఆ నౌక భూకక్షలోనికి చేరుకొని ఆ తర్వాత ఎలా లాండింగ్ అవుతుందో నాసా ఇటీవల షేర్ చేసిన ఓల్డ్ లాండింగ్ వీడియో ఇది.

## అడ్వకేట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కొమ్మినేని వేణుగోపాల్



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 18 :** కడప నగరము చెందిన మా మిత్రుడు శ్రేయోభిలాషి, అందరి చేత మన్నలను పొందిన కొమ్మినేని వేణుగోపాల్ ప్రముఖ అడ్వకేట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఫోక్సో కోర్టు కడప, నిమితులయినందుకు ఆయన స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు. స్నేహితుల బృందంలో ఇక్బాల్ భాష ప్రముఖ సేవాకర్త, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు, మస్తాన్ ,సురేష్ బాబు , జీవి కేశవ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి ముక్తి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్, మరియు ప్రముఖ డైలీ దినపత్రిక పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, వారి మిత్రబృందము కొమ్మినేని వేణుగోపాలకు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

విద్యాశాఖకు అవినీతి మచ్చగా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సాంబశివారెడ్డి



**బ్యూరో రిపోర్ట్ రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్ మార్చ్ 18 :** కడప జిల్లాలో విద్యాశాఖలో 6 కోట్ల రూపాయల అవినీతిని మూటగట్టుకున్న ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ బి సాంబశివారెడ్డి పైన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో ఎన్నడూ లేని విధంగా అవినీతి అక్రమాలకు కేంద్ర బిందువుగా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సాంబశివారెడ్డి ఆరు కోట్ల రూపాయల స్కామ్ చేశారని మండిపడ్డారు ఇతను ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా ఎలాంటి అర్హత లేకపోయినా ఆనాడు ఉన్న డీఈఓ అనురాధ గారితో లోపాయి గారి ఒప్పందంతో ఇక్కడ డీఈవోగా అనురాధ గారే ఉంటారని అందుకు ప్రభుత్వంతో మాట్లాడతామని అక్రమ మార్గంలో పోస్టింగ్ వేపించుకున్న ఘనత సాంబశివారెడ్డిదని ఆరోపించారు వయసు రిత్య చూసిన, ప్రభుత్వ ఆదేశానుసారం చూసిన ఏ ఒక్కటి సాంబశివారెడ్డికి ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా వేసే అర్హత లేకపోయినా రాత్రికి రాత్రి పోస్టింగ్ ఇవ్వడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు ఇప్పటికే కొంతమంది ప్రభుత్వ పెద్దల అండదండలు ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్నారు. ఓపెన్ పరీక్షలు అంతా ఓపెనే అన్న చందంగా డబ్బు కట్టు కాపీ కొట్టు అని ఒక్కొక్క విద్యార్థి నుండి 8000 నుండి 10000 వరకు ప్రతి సెంటర్ నుండి సాంబశివారెడ్డి డబ్బులు తీసుకున్నాడన్నారు ఒక విద్యార్థి గొడవ కేసులో జైలుకు వెళితే ఆ విద్యార్థి పరీక్ష కూడా రాయించినటువంటి ఘనుడు సాంబశివారెడ్డి ఇలా వందల మంది విద్యార్థుల పరీక్షలను హాల్ టికెట్ ఒకరిది పరీక్ష మరొకరు రాసే విధానము తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి సాంబశివరెడ్డి తక్షణమే ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా తొలగించాలని,ఇతని అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని కోరారు స్పందించిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస రెడ్డి, అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆర్థికంగా వెనుకబడిన యువతకు ఉద్యోగ అవకాశాలు

**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 18 :** గూడూరు ఏపీ.ఎస్.ఎస్.డి.సి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఎస్. ఈ.ఈ.డి.ఏ.పి & డి.ఆర్.డి.ఏ సంయుక్తంగా గూడూరు లోని డిఆర్ డబ్ల్యు డిగ్రీ కాలేజీ నందు ఉద్యోగమేళాను నిర్వహిస్తు న్నాయి. 22-03-2025 శని వారం ఉదయం 8:30 నిమి షాలకు గూడూరు లోని డిఆర్డ బ్ల్యూ కాలేజ్ జెడ్పీ హైస్కూల్ రోడ్డు నందు ఉద్యోగమేళా నిర్వహించబడును.10 వ తరగతి,ఇంటర్మీడియట్, ఐటి ఐ(ఏదైనా ట్రేడ్), డిప్లమా (ఏదైనా బ్రాంచ్), డిగ్రీ పూర్తి చేసిన,18- 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 20-03-2025. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

శాసన సభా ప్రాంగణ ప్రత్యేక ఫోటో సెషన్‌లో

## ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 18 :** రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో సీఎం, డిప్యూటీ సీఎంలు, శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ప్రత్యేక ఫోటో సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ పాల్గొని, శాసనసభలో తన ప్రాతినిధ్యాన్ని గుర్తుగా చారిత్రాత్మక ఫోటోలో చోటు దక్కించుకున్నారు.

## ఊటుకూరు గ్రామంలో భూ కొనుగోలు పథకంలో అక్రమాలను వెలికి తీయాలి




**కావలి పెన్ పవర్- మార్చి 18 :** విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో భూ కొనుగోలు పథకం ద్వారా కొనుగోలు చేసిన 90 ఎకరాల భూ అక్రమాలను వెలికి తీసి ఎస్సీలకు అప్పజెప్పాలని లేనియెడల శనివారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి అధికారులను హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన బాధితులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విడవలూరు మండలంలోని ఊటుకూరు దళితవాడ కాపురస్తులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2018 సంవత్సరంలో సర్వేనెంబర్ 1288, 1294 మొత్తం 90 ఎకరాల 86 సెంట్లు భూమిని 91 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇవ్వటం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన ఆ భూమిని అల్లూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని ఏడు కోట్ల 49 లక్షల 50వేల 500 రూపాయలు రైతులకు కూడా చెల్లించి చారని తెలిపారు. కానీ అప్పటినుంచి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్వే చేసి ఆ భూములను దళితులకు చూపించలేదని తెలిపారు. రైతుల దగ్గర నుంచి భూములు కొనుగోలు చేసినా తిరిగి ఆ రైతులే సాగు చేసుకుంటున్న పరిస్థితి అక్కడ ఉందన్నారు. కానీ రెవెన్యూ అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా రైతులతో కుమ్మక్కై ఎస్సీల కోసం కొనుగోలు చేసిన భూములను ఇప్పటివరకు చూపించలేదని తెలిపారు. అయితే ఎస్సీ కార్పొరేషన్ వారు లబ్ధిదారులకు ఇచ్చిన భూములు తాలూకా డబ్బులు కట్టమని ఒత్తిడి తీస్తున్నారని అటు డబ్బులు కట్టలేక, ఇటు భూములు స్వాధీనం చేసుకోలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా సదరు భూమిని సర్వే చేసి ఎస్సీలకు పంచి పెట్టాలని లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి నాయకులు రెబ్బా పాపారావు, అద్దంకి కార్తీక్ ,జరుగుమల్లి విజయరత్నం, జడ్డా వాసు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల, మార్చి 18: పెన్ పవర్ :** నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా వుండే అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో నున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆహార పదార్థాలు ఇస్తున్నారా లేదా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు, మధ్యాహ్నా, రాత్రి భోజనాలకు ఎంతమంది పేదలు వస్తున్నారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదు రూపాయలు చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహార పదార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టర్‌కు నివేదించారు.

# గురువుకు గురుదక్షిణ "నేనే"

శిష్యుడు కాగోరిన ఒక అందమైన యువకుని కథ సమ్మిరెడ్డి కృష్ణా రెడ్డి హార్ట్ ఫుల్ నెస్ అభ్యాసి కన్హా శాంతి వనం







**బ్యూరో రిపోర్ట్ 10 పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 18 :** ఒక ప్రపంచప్రఖ్యాత గురువుకు శిష్యుడు కాగోరిన ఒక యువకుడు ఆ గురువు దగ్గరకు వెళ్ళి," ప్రభూ! నన్ను మీ శిష్యునిగా స్వీకరించండి" అని కోరాడు.ఆ గురువు గురుదక్షిణగా " ఈలోకంలో నీకు కనిపించిన అతి హీనమైన దానిని తెచ్చి నాకు సమర్పించు, అప్పుడు నిన్ను నేను అంగీకరిస్తాను అన్నాడు ".ఈ యువకుడు అతిహీనమైనదానిని గురించి అన్వేషిస్తూ తిరగ సాగాడు.అతడికి ఏదీ కనిపించలేదు.ఒకదానిని మించినది మరొకటి కనిపిస్తూ ఉండేది.ఇలా మూడేళ్ళు గడిచాయి.ఒకరోజు ఆ యువకుడు మరుగుదొడ్లో కూర్చున్నాడు.దానిలోని అశుద్ధాన్ని చూసి " అన్నిటికన్నా హీనమైన వస్తువు యిదే !దీనిని ఎవరూ చూడడానికి గానీ, తాకడానికి గానీ ,వాసన చూడడానికి గానీ ఇష్టపడరు" అని భావించి,దానిని గురుదక్షిణగా యిచ్చేందుకై చేతితో తీసుకునేందుకు ప్రయత్నిస్తాడు.అంతలో " ఆగు! నన్ను నీవేమి చేసుకుంటావు?అని ఆ అశుద్ధం అడిగింది. " ఈలోకంలో అతి హీనమైన దానిని గుర్తించి సమర్పించాలని నా గురువు ఆజ్ఞాపించాడు.అది నీవే అని తెలుసుకోవడానికి నాకు మూడేళ్లు పట్టింది.కాబట్టి నిన్ను నాగురువు గురుదక్షిణగా తీసుకువెళ్ళబోతున్నాను. "అని ఆశిష్యుడు చెప్పాడు. "చూడు,!నిన్న నేను ఆపిల్ పండును,అందమైన బొప్పాయి పండును. నువ్వు నన్ను ముట్టుకున్నావు. నేను ఇలా తయారయ్యాను. ఈ లోకంలో అతి హీనమైనది ఏదో నీకై నీవు ఆలోచించుకో! " అని అన్నది.అప్పుడు నిజమైన జ్ఞానోదయం అతనికి కలిగింది.చేతులు శుభ్రంగా కడుగుకొని ఖాళీ చేతులతో గురువు దగ్గరకు వెళ్ళాడు. " నా గురుదక్షిణ ఏదీ ? వట్టి చేతులతో వచ్చావేమిటి? అని గురువు అడిగాడు. "ప్రభూ!నేనే నీ గురు దక్షిణను" అంటూ ఆయన పాదాలపై పడ్డాడు. "ఈలోకంలో అతిహీనమైనది నేనే "అన్నాడు. "లే!నీవు నా శిష్యుడవు "అని గురువు అతడిని స్వీకరించాడు. అతిహీనమైనది మనకు బాహ్యంగా లేదు.అది మనలోనే ఉంది.ఆ అతిహీనమైనదానిని తొలగిస్తే, అత్యుత్తమమైనది అక్కడే ఉంటుంది.ఉప్పులోనుండి ఉప్పదనాన్ని తొలగిస్తే,ఇంకా ఏమి మిగులుతుంది?అది ఇంకా ఉప్పు ఎంత మాత్రం కాదు. పంచదారలోనుండి తీపి దనాన్ని తొలగిస్తే ఇంకా ఏమి మిగులుతుంది? లక్షణాలు గానీ,రూపంగానీ,పేరుగాని లేనిది భగవంతుడు.కాబట్టి కొన్నింటిని తొలగించడం ద్వారానే దివ్యత్వం సిద్ధిస్తుంది.నేను అహంకారాన్ని, అహంకారము తొలగించు.నేను జ్ఞానిని, జ్ఞానాన్ని తొలగించు.నేను సమర్థుడను,ఆ సామర్థ్యాన్ని తొలగించు.అలాగని మనం అసమర్థులమై పోతామని కాదు.దానికి భిన్నంగా మనం మరింత సమర్థవంతులమవుతాము.తలుపు క్రింద ఖాళీలోనుండి మంచుగడ్డ ప్రవేశించలేదు.కానీ చల్లని గాలి ప్రవేశించగలదు.

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సభను

# విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు



**జలదంకి పెన్ పవర్ -మార్చి 18 :** జలదంకి మండల కేంద్రంలో సోమవారం జనసేన పార్టీ నాయకులు వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తేలపోలు రమేష్ మాట్లాడుతూ మార్చి 14వ తేదీ పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంనకు ఉదయగిరి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో వెళ్లి విజయవంతం చేసిన జనసేనకులకు, వీర మహిళలకు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ అజయ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు భోగినేని కాశీ తరపున తేలపోలు రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవంనకు ఒక నెల ముందు నుంచీ పక్క ప్రణాళిక తో సభకు విచ్చేసిన అందరికీ భోజన, వసతి సదుపాయం, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు జరగకుండా జిల్లా ఇంచార్జ్ వేములపాటి అజయ్ కుమార్‌కి అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. దాదాపుగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గం మొత్తం 40 బస్సుల్లో దాదాపు రెండు వేల నుంచి 2500 మంది వరకు పాల్గొనటం జరిగింది అని తెలిపారు.

రాబోయే కాలంలో అందరు పార్టీ ఏమి ఆదేశించిన అది చేయటానికి తూచా తప్పకుండా పాటించి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. పార్టీ ఆదేశించిన ఏ పనైనా ఉదయగిరి నియోజకవర్గం నుండి ముందుగా మొదలు పెట్టాలని ఆయన కోరారు. అధికారం లేకుండా దాదాపు 12 సంవత్సరాలు ఒక పార్టీని నడపడం చాలా కష్టతరమైనది. అలాంటిది డిప్యూటీ సీఎం అధ్యక్షులు కళ్యాణ్ దాన్ని సుసాధ్యం చేశారు అని తెలిపారు. ఇప్పుడు మనందరం పార్టీపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టీ, వీలైనంత వరకు ప్రజలకి మంచి చేసే విధంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాలని అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశించారు అని తెలిపారు. దానికి అనుగుణంగా ఉదయగిరి లో మా వంతు మేము కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జలదంకి మండల నాయకులు తేలపోల రమేష్, ఉదయగిరి నియోజకవర్గ కమిటీ మెంబర్ గుండా బత్తిన రామ్మూర్తి, జనసేన నాయకులు ముళ్ళమూరి కృష్ణారావు, శెట్టిపల్లి మధు, మండల యువత అధ్యక్షులు కొల్లు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఏరియా ఆసుపత్రిలోని డయాలిసిస్ సెంటర్‌ను 5 పడకల నుండి 10 పడకలకు విస్తరించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్




**ధర్మవరం, మార్చి 18, రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్ :** అనారోగ్యంతో బాధపడుతున్న కిడ్నీ రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో, ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో డయాలిసిస్ సెంటర్ ను 5 పడకల నుండి 10 పడకలకు విస్తరించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. మాజీ ప్రధానమంత్రి, దివంగత భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి సందర్భంగా గత ఏడాది డిసెంబర్ 25న ఈ డయాలిసిస్ సెంటర్‌ను 5 మిషన్లతో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అయితే, డయాలసిస్‌కు అవసరమైన రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా మరో 5 మిషన్లను ఏర్పాటు చేసినట్లుగా ఎక్స్ వేదికగా పేర్కొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్. దీనితో ఆసుపత్రిలో డయాలిసిస్ పడకల సంఖ్య 10కి చేరుకుంది. ఈ డయాలిసిస్ సెంటర్ విస్తరణ ద్వారా మరింత మందికి సౌకర్యవంతమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని ఆసుపత్రుల్లో ఇదే తరహా సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ యోచన కూడా ఉంది అని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్

**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 18 :** గూడూరు,కోట సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో 20-03-2025,ఉదయం 11-30 గంటల నుండి 1-30 గంటల వరకు చెందోడు కరెంట్ ఆఫీస్ నందు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడును. కార్యక్రమంలో అధికారులు ఛైర్పర్సన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి(రైరర్డ్ జడ్జి), ఆర్థిక సభ్యులు కే.రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్. అంజని కుమార్, స్వతంత్ర సభ్యులు డబ్ల్యు.విజయలక్ష్మి పాల్గొంటారు. పై అధికారులచే గూడూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని గూడూరు,కోట సబ్ డివిజన్లకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడును. ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కు చెందిన అధికారులు, సిబ్బంది ఈ అదాలత్ హాజరవుతారు, కావున విద్యుత్ వినియోగదారుల యొక్క పరిష్కారము కానీ సమస్యలు వ్రాతపూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు తెలిపారు.

## ఘనంగా రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు




**కావలి పెన్ పవర్- మార్చి18 :** తెలుగుదేశం పార్టీ కావలి నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్ కుమార్ చౌదరి కి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి బొకేలను అందజేశారు. భారీ కేకును కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. తెలుగు తమ్ముళ్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తనపై చూపిన అభిమానానికి రాజ్ కుమార్ చౌదరి ధన్యవాదములు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందించిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బోనేని



**కొమరోలు పెన్ పవర్ మార్చి 18 :** గుండె ఆపరేషన్ జరిగి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న గుర్రం చంద్రబాబు కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తమ సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొమరోలు కు చెందిన గుర్రం చంద్రబాబుకు ఇటీవల వైద్యులు గుండె ఆపరేషన్ చేశారు. ఇప్పటివరకు కుటుంబ సభ్యులు అప్పులు చేసి ఐదు లక్షల రూపాయల వరకు చంద్రబాబు ఆరోగ్యానికి ఖర్చుపెట్టారు. చంద్రబాబుకు ఇంకా మెరుగైన వైద్యం చేయించవలసినదని వైద్యులు చెప్పడంతో అందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురై గుర్రం చంద్రబాబు కుటుంబం దిక్కుతో తన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. గుర్రం చంద్రబాబు కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, తమ ఫౌండేషన్ సభ్యులతో చర్చించి విరాళాలు సేకరించారు. ఆ మేరకు సమకూరిన పదివేల రూపాయలను మంగళవారం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థకు అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి సుధాకర్ యాదవ్, సభ్యులు పందనబోయిన భూపాల్ కొమరోలు చెందిన వాసుదేవ రెడ్డి తదితరులు గుర్రం చంద్రబాబు ఇంటికి వెళ్లి చంద్రబాబును పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తమకు ఆర్థిక సహాయం అందజేసిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు, కోశాధికారి సుధాకర్ యాదవ్‌తో పాటు కార్యవర్గ సభ్యులకు గుర్రం చంద్రబాబు కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

## రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**(3వ పేజీ తరువాయి)** చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అదనపు కమిషనర్‌ను ఆదేశించారు...హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి నష్ట పరిహారం మంజూరు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిటీసి, కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు హెల్మెట్ ను ఉపయోగించేలా అవగాహన కల్పించడంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పెట్రోల్ షాపులలో నో హెల్మెట్-నో ఎంట్రీ అని బ్యానర్ లను ఏర్పాటు చేయాలన్నారు..గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు ఎక్కడ ఏర్పాటు చేయాలనే వివరాలు ఇచ్చామని, ఆమేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడిలు, తదితరులు పాల్గొన్నారు.

### మాగుటూరు, కాకర గ్రామలలో

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**అర్ధవీడు, పెన్ పవర్, మార్చి 18 :** మండలంలోని మాగుటూరు, కాకర గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ మాట్లాడుతూ రైతు సోదరులు అందరూ ఎవరైతే కందులు శనగ పంట సాగు చేశారో వారు ప్రభుత్వ మద్దతు ధర అమ్ముకోవాలని అనుకుంటే సంబందిత రైతు సేవ కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. కందులకు రూ 7550 లు, శనగ పంటకు రూ 5650లు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అమ్మిన తరువాత వారం రోజుల్లోపు నగదు రైతుల అకౌంట్లో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రమాదేవి, శాకీర్ పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాలలో జీపుజాత ప్రచారం



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 18 :** వెలుగొండ ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన కనిగిరిలోని ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని చెర్లోపల్లి, అరివేముల, ఉప్పలపాడు, నల్లమడుగుల, పుల్ల గూరపల్లి, ఆనికాలపల్లి, కోవిలంపాడు, కంభంపాడు, పెదరాజుపాలెం, చింత పూడి, ఆర్మెపల్లి, కే అగ్రహారం, పెద్ద గోగులపల్లి, వెంగనగుంట తదితర పంచాయతీల పరిధిలోని గ్రామాలలో మంగళవారం సిపిఎం పార్టీ జీపుజాతా కార్యక్రమం చేపట్టి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని ట్రిబుల్ ఐటీ కాలేజీని పామూరు మండలం దుబగుంట్ల వద్ద నిర్మించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. మండలం సస్యశ్యామలం కావాలన్నా, వ్యవసాయానికి నీటి కొరత తీరాలన్నా, త్రాగునీటి సమస్య తీరాలన్న వెలుగొండ ప్రాజెక్టును సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టు పూర్తి చేయడంలో రాజకీయ నాయకులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రజలు పోరాటాలు, ఆందోళనలు చేస్తే తప్ప ఈ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదన్నారు. కావున ఈనెల 20వ కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టే నిరసన కార్యక్రమంలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, అంకేపల్లి వెంకటేశ్వర రెడ్డి, పొదిలి నరసింహులు, జి ఏసుదాసు, బి యేసు రత్నం, పి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఏపి లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్-2025లో పాల్గొన్న

## గూడూరు ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్





**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 18 :** విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగుతున్న ఏ పి లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ - 2025 పోటీలలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ, "క్రీడలు మనకు ఆరోగ్యాన్ని అందించడంతో పాటు మనస్సును చురుకుగా ఉంచుతాయి. ప్రజాప్రతినిధులుగా తాము ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ఇలాంటి క్రీడా పోటీలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి" అని తెలిపారు.

## మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమం






**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 18 :** కర్నూలు జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యాలయంలో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి.కబర్ది కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై న్యాయ వాదులకు, ఎన్.జి.ఓ.లకు ఏర్పాటు చేసిన 40 గంటల శిక్షణ తరగతులలో భాగంగా రెండవ రోజు కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్ పిజి, జ్యోతి గోపి నాధన్‌లు మధ్యవర్తిత్వంపై శిక్షణ తరగతులను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు యన్.జి.ఓలు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### - సిఓఈ ఏ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్, రాష్ట్ర కార్యదర్శి ఈదులమూడి మధుబాబు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 18 :** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కే. సుమన్, రాష్ట్ర కార్యదర్శి ఈదులముడి మధుబాబు కోరారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో మంగళవారం వారు జిల్లా కమిటీ తో సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పరాజు చిన రాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్, మధుబాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీస్ అయిన ప్పటికీ రాష్ట్రంలో మెప్మా, సెర్ప్‌లలో పనిచేసే ఉద్యోగులకు అప్పటి ప్రభుత్వం హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించిందని ప్రస్తుతం అందరూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నారని వీరికి భద్రత లేని కారణంగా అనేక ఇక్కట్లు పడుతున్నారని తెలుపుతూ అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రతతో పాటు, భరోసా కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల మంత్రివర్గం సమావేశంలో ఆప్కాస్ రద్దుపై వస్తున్న ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మరల ప్రైవేటు ఏజెన్సీల దోపిడీకి గురి అయ్యేటట్లుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బయటకు నెట్ట వద్దని తెలుపుతూ మెరుగైన విధానాన్ని తీసుకుని వచ్చి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని, అలాగే ఆప్కాస్ రద్దుపై ఏర్పడిన అనిచితిని ప్రభుత్వం తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నాయకులు రాఘవరావు, రాయుడు, నాగమల్లెస్వర రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి : మండల వ్యవసాయాధికారి భాస్కర్ రెడ్డి



గిద్దలూరు పెన్ పవర్ మార్చి 18 : గిద్దలూరు కొత్తపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూసార పరీక్ష ఆవశ్యకతను,దాని వల్ల కలిగే లాభాలు, మట్టి నమూనా సేకరణ వివిధ దశలు,మట్టి నమూనా సేకరణ లో తప్పనిసరిగా తీసుకోవలిసిన జాగ్రత్తలు,ప్రయోగ శాలలో పరీక్ష పంపే విధానం,సమగ్ర పోషక యాజమాన్య పథకం ద్వారా నేల సారవంతం ను బట్టి ఎరువులు, తగు యాజమాన్య చేసే విధంగా పద్ధతుల ద్వారా రైతులకు మేలు చేసే విదంగా పలు అంశాలను చర్చించారు. మట్టి నమూనాలను గట్ల ప్రక్కన, చెట్ల నీడలో, నీళ్లు నిలబడే చోట, గుంటల్లో మొదలైన చోట్ల తీయరాదని అలాగే మట్టి నమూనాలు తప్పనిసరిగా చదరంగా ఉన్న చోటే తీయాలని , ఒక మట్టి నమూనా విశ్లేషణ 5 ఎకరాలకు సరిపడ భూమిలో మట్టి నమూనాలు తీసినట్లు అర్థం చేసుకోవాలని తెలిపారు.

అలాగే మట్టి నమూనాలను ఖచ్చితంగా "వి" ఆకారంలోనే తీసుకోవాలని, తరువాత చుట్టు పక్కల భూమిలోని అన్నీ పొరలు వచ్చేట్లు నమూనా సేకరించాలని , తరువాత నీడలో ఆరబెట్టి చతుర్విభజన పద్ధతి ద్వారా చివరికి 500 గ్రాముల మట్టిని నమూనాగ పరిగణలోకి తీసుకోవాలని వివరించారు. భూసార పరీక్ష పత్రాల లో వచ్చిన విశ్లేషణ ఆధారంగా సిఫారసు ప్రకారమే రసాయనికి ఎరువులు వాడుకోవాలని, విచక్షణారహితంగా వాడుకోరాదని దీని వలన నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని, భావి తరాలకు ఆరోగ్యవంతమైన భూములు ఇవ్వవచ్చని తెలిపారు. ఇప్పటినుండి సూక్ష్మ పోషకాలు సబ్సిడీ పై పొందాలంటే తప్పనిసరిగా భూసార పరీక్షా విశ్లేషణ పత్రం తప్పక ఉండాలని ప్రభుత్వం వారు నిర్ణయించారు కావున ప్రతి ఒక్కరూ భూసార పరీక్షలు చేయించుకొని కార్డు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని రైతులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రికి బేడ జంగం సంఘం నేతల కృతజ్ఞతలు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 18 :** కూటమి ప్రభుత్వం బేడ జంగాలకు ఎస్సీ వర్గీకరణ నిమిత్తం కులాలను విభజించే ప్రక్రియలో భాగంగా గత కొన్ని సంవత్సరాల నుంచి బేడ జంగం సభ్యులు పడుతున్న ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకొని వారిని రెల్లి ఉప కులాలుగా బెడజంగాలు చేర్చడం, అలాగే 20వ తారీఖున అది నేషనల్ ఎస్సీ కమిషన్ పంపించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల బేడ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉద్దండి మల్లికార్జున రావు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎంసీఏ భవనంలో బేడ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉద్దండి మల్లికార్జునరావు పత్రిక సమావేశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా బేడజంగంలో చదువుకున్న విద్యార్థులకు కుల సర్టిఫికెట్ లేక ప్రభుత్వ తరపున వచ్చే అనేక పథకాలను విద్యార్థులకు చేకూరే అనేక వసతులను లేక చాలా ఇబ్బందులు పడటాన్ని రంగరాజు మిశ్రా ఏక సభ్య కమిషన్ ముందు మా సమస్యలు చెప్పుకోవటంతో వాటిని పరిగణలోకి తీసుకొని కుల వర్గీకరణలో ఎస్సీ లలో చేర్చటం మాకు ఎంతో మేలు చేసిన వారయ్యారని ప్రభుత్వాన్ని కొనియాడారు. ముందుగా బిఆర్ అంబేద్కర్, నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏక సభ్య కమిషన్ చైర్మన్ అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి బేడ జంగం కులానికి అహర్నిశలు కష్టపడిన రాష్ట్ర అధ్యక్షుడు దూపం సత్యం చిత్ర పటాలకు కి పాలాభిషేకం చేశారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎనగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ పోరాట ఫలితం మాకు దక్కిందని మమ్మల్ని గుర్తించిన ఈ ప్రభుత్వం కి మేము ఎన్నడూ విశ్వాసంగా ఉంటామని రాబోయే కాలాల్లో మా కులానికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా భరోసాగా ఉంటుందని ఈ ప్రభుత్వం మీద మాకు నమ్మకం ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ మరిపూడి భద్రయ్య, జిల్లా సెక్రెటరీ ఈయనగంటి ఆనందరావు, నాటకం శంకర్ రావు పాల్గొన్నారు.

### సమాఖ్య రుణాలను 100 శాతం రికవరీ చేయాలి

#### - డిఆర్ డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. నారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 18 :** మండల సమాఖ్య అకౌంటెంట్ లు తీసుకున్న రుణాలను 100 శాతం రికవరీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి. నారాయణ కోరారు. స్థానిక టిటిడిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లీగల్ కో ఆర్డినేటర్ లు, అకౌంటెంట్‌లు సిబ్బంది ని మండలాలు వారిగా అన్ని రుణాలు పై సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి, ఉన్నతి, సిఐఫ్, జీవనోపాధులు, రుణాలను త్వరితగతిన రికవరీ చేయించి జిల్లా ను ముందుంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అకౌంటెంట్ లు, క్లస్టర్ లీగల్ కోఆర్డినేటర్‌లు, జిల్లా లీగల్ కోఆర్డినేటర్ బెజ్జం రమేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే వినతి



**(శ్రీకాళహస్తి : మార్చి 18 పెన్ పవర్ (ప్రతినిధి) :** అమెరికాలో కాల్పులకు గురైన పోతుంగుంట మోహన్ సాయి కుటుంబాన్ని ఆదుకోవాలని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు ఈ మేరకు మంత్రి లోకేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు స్పందించిన మంత్రి బాధితుడు పోతుంగుంట మోహన్ సాయికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.

## శ్రీకాళహస్తిలో ఆర్టిఐ యాక్ట్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా




**(శ్రీకాళహస్తి : మార్చి 18 పెన్ పవర్ (ప్రతినిధి) :** శ్రీకాళహస్తిలో ఆర్టిఐ యాక్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి యోగానంద ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు పట్నంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు యోగానంద్ శ్రీధర్ సంయుక్తంగా మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు బ్యాంకులు ఆర్థిక వ్యవస్థలు యువతను ప్రలోభాలు పెడుతూ క్రెడిట్ డెబిట్ కార్డులు ఆర్థిక వడ్డీలకు అప్పుల రూపంలో నగదును ఇస్తూ యువతను పెడదోవ పెడుతున్నాయన్నారు వీటికి అడ్డుకట్ట వెయ్యాలన్నారు.

## మండల కేంద్రంలోని కేవీబీ పురం సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌ని ఏర్పాటు చేయండి

**(శ్రీకాళహస్తి, మార్చి 18 పెన్ పవర్ (ప్రతినిధి) :** ఆధార్ కార్డు సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సౌకర్యార్థం ప్రజల ప్రభుత్వ సేవలు పొందడానికి తాలూకాల నుండి మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వం మండలాలలో ప్రతి పంచాయతీకి సచివాలయంలను ఏర్పాటు చేశారు. అందులో అన్ని శాఖల అధికారులను నియమిస్తూ జరుగుతుంది. మండలంలో 59 పంచాయతీలలో 19 సచివాలయాలతో మండల ప్రజలకు సౌకర్యాలు జరుగుతున్నాయి మండల కేంద్రమైన కేవీపీ పొలంలో కొన్ని నెలలుగా డిజిటల్ అసిస్టెంట్‌ను ఏర్పాటు చేయకపోవడంతో కేవీపీ పురం పంచాయతీల ప్రజలకు ఆధార్ కార్డు తదితర డిజిటల్ సేవలు పొందటానికి పలు రకాలుగా కేవీ బి పురం పంచాయతీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇన్చార్జి ఏర్పాటు చేశారు కానీ పూర్తి స్థాయిలో సేవలు పొందటానికి అవకాశం లేకుండా పోయింది ఇది మండల కేంద్రము శాఖల మండల స్థాయి అధికారులు కేంద్రంగా ఉండి అలాంటి చోట సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ను రెగ్యులర్గా ఏర్పాటు చేయాలని అందులో ఆధార్ సేవల కేంద్రాన్ని మండల కేంద్రంలో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని దీనిపైన జిల్లా అధికారులు స్పందించి ఎక్కడో మారుమూల ప్రాంతాలలో ఆధార్ సేవలు ఏర్పాటు చేశారని ఆధార్ సేవలు చేయగలిగినటువంటి ఏర్పాటు చేసి మండల కేంద్రంలో ఆధార్ సేవలు కేంద్రాన్ని తప్పకుండా ఏర్పాటు చేయాలని దీనిపైన ఎమ్మెల్యే, ఎంపీలు మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో అలాంటి సదుపాయాల డిస్టేస్టెంటును నియమించి ఆదార్ సేవలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీకాళహస్తి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన



**(శ్రీకాళహస్తి, మార్చి 18 పెన్ పవర్ (ప్రతినిధి) :** శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణను వ్యతి రేకిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ మాల కులస్తులు అందరూ ఏకమై ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని చెప్పారు ఎస్సీ వర్గీకరణ జరుగుతుంటే ఎస్సీ కులానికి చెందిన ఎమ్మెల్యేలు నోరు ఇవ్వకపోవడం బాధకరమని చెప్పారు.

## 0-5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదును పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మార్చి 18 : పెన్ పవర్ ప్రతినిధి :** 0-5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ వివరాల నమోదును పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆధార్ ఎన్రోల్మెంట్, ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 0 నుండి 5 సంవత్సరాల వయసుగల పిల్లల ఆధార్ నమోదులో జిల్లా వెనుకబడి ఉందన్నారు.. జిల్లాలో ఉన్న 106 ఆధార్ కేంద్రాలు ఉన్నాయని, రోజుకు 20 చొప్పున నెలలోపు ఆధార్ ఎన్రోల్మెంట్ ను పూర్తి చేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు.. సబ్ కలెక్టర్, ఆర్డీవో లు కూడా ఈ అంశంపై శ్రద్ధ తీసుకోవాలని, ఆధార్ నమోదు తో పాటు బర్త్ సర్టిఫికెట్ లేని వాళ్లకు బర్త్ సర్టిఫికెట్ ఇప్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆయా డివిజన్ ల లోని తహసీల్దార్లు, సిడిపివోలు సూపర్వైజర్లు తదితరులతో రేపు వెంటనే సమావేశం ఏర్పాటు చేసి ఆధార్ నమోదు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.. ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ కూడా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని సూచించారు. 5 సంవత్సరాల తరువాత ఆధార్ అప్డేషన్ చేసుకోవాలని, 15 నుండి 17 సంవత్సరాల మధ్య కూడా మరొకసారి కూడా అప్డేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఐసీఈడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల, డీఈవో శామ్యూల్ పాల్ , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఎల్‌డిఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డిఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

